నేత్రదానంతో పలువురి జీవితాల్లో వెలుగు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల



జిల్లా జడ్జికి కంటి పరీక్ష చేస్తున్న వైద్యులు

ఖలీల్‌వాడి: అందమైన ప్రపంచాన్ని మనకు పరిచయం చేసే అవయవం, దేహంలోని ముఖ్యమైన భాగం నేత్రమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ సౌజన్యంతో డాక్టర్ అగర్వాల్ కంటి దవాఖాన వారు జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ సమావేశపు హాల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.

నిజామాబాద్ బార్ అసోసియేషన్ సామాజిక దృక్పథంతో వైద్యారోగ్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్‌గౌడ్ మాట్లాడుతూ.. కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పని ఒత్తిడికి లోనవుతారని దాని వలన కళ్లపై ప్రభావం పడుతుందని అన్నారు. కంప్యూటర్లు, సెల్‌ఫోన్స్, ల్యాప్‌టాప్, ట్యాబ్‌ల వినియోగంతో కంటి చూపు సమస్యలు నెలకొంటాయని, దీనిని అధిగమించడానికి కంటి వైద్యపరీక్షలు చేసుకోవాలని అన్నారు. డాక్టర్ శరత్ జోషి, ఆస్పత్రి అప్తమలిస్ట్ విభవ్, చరణ్‌గౌడ్, గణేశ్ సంజయ్ న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి, కక్షిదారులకు కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. జడ్జి కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు రాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి, ఇన్‌చార్జి గవర్నమెంట్ ప్లీడర్ వెంకటరమణగౌడ్, న్యాయవాదులు ఎం లక్ష్మణ్, కవిత రెడ్డి, అంజలి, రజిత, ఆరెటి నారాయణ, రాణదేశ్, మాణిక్ రాజు, విఘ్నేశ్, చింతకుంట సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్: జిల్లా కేంద్రంలో 84 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎంఆర్‌ఎఫ్ దరఖాస్తు చేసుకున్న మొత్తం ఖర్చులో 50 శాతం లబ్ధిదారులకు చెల్లించాలని అసెంబ్లీలో డిమాండ్ చేస్తానని అన్నారు. 84 మందికి రూ.25.65లక్షలు విలువ చేసే చెక్కులను అందజేశారు. ప్రస్తుత రోజుల్లో వైద్యం ఎంతో ఖరీదైందని, రూ. లక్షల్లో ఖర్చు చేస్తే కేవలం రూ.20వేల వరకు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుండడంతో పేదలపై తీవ్ర ఆర్థికభారం పడుతోందని అన్నారు. అనంతరం చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎర్రం సుధీర్, మాస్టర్ శంకర్, రాఘవేందర్, నాయకులు బంటు రాము, ఇల్లెందుల ప్రభాకర్, బాలకృష్ణ, తారక్ వేణు, మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే



నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతోంది. సర్వేలో భాగంగా జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్ రావు ఇంటికి ఇన్యుమరేటర్లు వచ్చి సర్వే చేపట్టారు. సర్వేను తాను పూర్తి సహకారం అందించానని, ఇన్యుమరేటర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆకుల కొండూర్ గ్రామస్తులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం గ్రామంలోని సమస్యల గూర్చి విన్నవించారు. గ్రామంలోని పలు ఆలయాలు, కేజీబీవీ ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని, కొండూర్‌లో లిఫ్టును మరమ్మతులు చేయించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు. కొండూరు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాటర్ డిస్పెన్సర్ వితరణ



నిజామాబాద్ రూరల్: నగరంలోని సరస్వతి శిశు మందిర్‌కు కెనరాబ్యాంక్ సిబ్బంది వాటర్ డిస్పెన్సర్‌ను మంగళవారం పాఠశాలకు వితరణ చేశారు. శిశు మందిర్‌లో ఉన్న చిన్నపిల్లలు అనారోగ్యం బారిన పడకుండ స్వచ్ఛమైన నీటిని అందించేందుకు దీనిని అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగం నుంచి తొలగించడం అన్యాయం

నిజామాబాద్ అర్బన్: డీఎస్సీ నియామకంలో ఉద్యోగం పొందిన లావణ్యను తొలగించడం అన్యాయమని, తిరిగి ఆమెను విధుల్లోకి తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డీఈవో అశోక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రశాంత్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఉద్యోగం తొలగింపు వ్యవహారంపై విద్యాశాఖ అధికారుల పాత్రపై విచారణ చేపట్టాలన్నారు. సాంకేతిక కారణాలను కారణంగా చూపుతూ ఆమెను ఉద్యోగం నుంచి తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు సొంతం బాలయ్య, జమీదుల్లా, సుధాకర్ ఉన్నారు.

నిధులు విడుదల చేయండి



నిజామాబాద్ అర్బన్: ప్రభుత్వ పాఠశాలలకు మరమ్మతుల కోసం నిధులు విడుదల చేయాలని తపస్ అధ్యక్ష, కార్యదర్శులు డీఈవో అశోక్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా పాఠశాలలను బాగు చేసి రంగులు వేయకపోవడం సరైంది కాదన్నారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణవేణి, బద్రీనాథ్, సభ్యులు ఉన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన



నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ నగరంలో సుడిగాలి పర్యటన చేశారు. మంగళవారం ఉదయం 5 నుంచి 8 గంటల వరకు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. నగరంలో జరుగుతున్న పారిశుధ్య పనులు పరిశీలించి సర్కిల్ కార్యాలయాల్లో తనిఖీలు చేశారు. శానిటరీ వార్డుల్లో ఉద్యోగుల హాజరును పరిశీలించారు. గాజుల్‌పేట, పెద్దబజార్, పులాంగ్, కంఠేశ్వర్, గూపన్‌పల్లి, గంగాస్థాన్-1, 2, ముబారక్‌నగర్‌లలో పర్యటించారు. నగరంలో ఎక్కడా చెత్తలేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. శానిటేషన్ సిబ్బంది, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు ఉన్నారు.

నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న ఆకుల పాపయ్య

డిచ్‌పల్లి/ సిరికొండ: కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 26న దేశవ్యాప్తంగా జరిగే నిరసన ప్రదర్శనలో రైతులు, కార్మికులు పాల్గొనాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుడు ఆకుల పాపయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో వేల్పూర్ భూమయ్య, మచ్చర్ల నాగయ్య, సాయినాథ్, దేవ సామి తదితరులు పాల్గొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి కార్పొరేట్ల కంపెనీలకు అనుకూల విధానాలను అవలంభిస్తోందని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్ అన్నారు. మండలంలోని గడ్కుల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 26న ఆందోళనలు నిరసనలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో రామకృష్ణ, దామోదర్ సాయిరెడ్డి, లింబాద్రి, అనిస్, కిశోర్, రమేశ్, బాల్‌రెడ్డి, ఎర్రన్న, ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి



నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నగరంలోని మహిళా పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్స్, దేవిక, రాహుల్, సాయి కిరణ్, రాజు, మౌనిక, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

సింహగర్జనను విజయవంతం చేయండి



జిల్లా కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు

నిజామాబాద్‌నాగారం/ డిచ్‌పల్లి: హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో డిసెంబర్ 1న నిర్వమించే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి చెన్నయ్య, కో చైర్మన్ బూర్గుల వెంకటేశ్వర్లు కోరారు. ఆర్అండ్‌బీ అతిథి గృహంలో కార్యక్రమానికి సంబంధించి గోడప్రతులను మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంగిరి ప్రదీప్, ఎడ్ల నాగరాజ్, అలుక కిషన్, ఆనంపల్లి ఎల్లయ్య, సఖి ఉదయ్, అమృత్, నంది, సుశీల్ కుమార్, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే మాలల సింహగర్జనను మాలలు విజయవంతం చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు విజయ్, ఉపాధ్యక్షుడు రాజేందర్ కోరారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలో మాలల సింహగర్జన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాజేందర్, లక్ష్మణ్, పాశం కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మాలల అభ్యున్నతే ధ్యేయంగా డిసెంబర్ 1న హైదరాబాద్‌లో చేపట్టిన మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని జిల్లా మాల కో-ఆర్డినేటర్ నేరేడు లక్ష్మణ్ కోరారు. మండల కేంద్రంలోని మాల సంఘంలో సభ్యులతో కలిసి సింహగర్జన కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. మాలలు సింహ గర్జనను విజయవంతం చేయాలని కోరారు. కేసుపల్లి రవి పాశంకుమార్, సఖి, విజయ్ కుమార్, సిద్ధం రాజేందర్, తలారి రాకేశ్, లింగం రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



సిరికొండలో..

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



డిచ్‌పల్లిలో నివాళులు అర్పిస్తున్న నాయకులు



సిరికొండలో..

డిచ్‌పల్లి/ సిరికొండ: డిచ్‌పల్లి, సిరికొండ మండలాల్లోని పలు గ్రామాల్లో దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి



నిజామాబాద్ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె రామ్మోహన్‌రావు, శిర్ప హనుమాన్లు, ప్రసాద్ రావు, లావు వీరయ్య, బన్సీలాల్, భోజారావు, రాధాకృష్ణ, జార్జ్, దీన సుజాత, లలిత, లక్ష్మీనారాయణ, హమీదుద్దీన్, రాజేందర్, మధుసూదన్, శిర్ప లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు మెహందీ పోటీలు

నిజామాబాద్ అర్బన్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో కళాశాల విద్యార్థులకు మెహందీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని గ్రంథాలయ అధికారి తారకం తెలిపారు.

రేపు జాజుల శ్రీనివాస్‌గౌడ్ రాక

నిజామాబాద్‌అర్బన్: సమగ్ర కులగణన చైతన్యయాత్రలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఈ నెల 21న గురువారం జిల్లాకు రానున్నట్లు జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ పేర్కొన్నారు. మంగళవారం కేర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేవంలో మాట్లాడారు. కులగణన చైతన్య సదస్సు అన్ని కులాల నాయకులతో సదస్సు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆకుల ప్రసాద్, గంగాకిషన్, రవీందర్, శంకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మేయర్ భర్త శేఖర్‌కు పరామర్శ

నిజామాబాద్ సిటీ: నగర మేయర్ భర్త, మాజీ కార్పొరేటర్ దండు చంద్రశేఖర్‌ను పలువురు పరామర్శించారు. సోమవారం సాయంత్రం నగరంలోని నాగారంలో దండు శేఖర్‌పై భౌతికదాడిచేసి తీవ్రంగా గాయపరిచిన విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం జిల్లాకేంద్రంలోని ప్రుడెన్షియల్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న శేఖర్‌ను పలువురు పరామర్శించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్ దిలీప్ కుమార్, మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లు, శానిటేషన్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు ఆసుపత్రికి తరలివచ్చారు. దండు చంద్రశేఖర్‌పై దాడిని సీపీఎం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు అన్నారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలని అన్నారు. పార్టీ నాయకులు నూర్జహాన్, దినేశ్ పాల్గొన్నారు.

ఇది రాజకీయ దాడే..

ఇందల్వాయి: మేయర్ దండు నీతుకిరణ్ భర్త చంద్రశేఖర్‌పై జరిగిన దాడిని బీఆర్‌ఎస్ మండల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇది ఖచ్చితంగా రాజకీయ దాడేనని విమర్శించారు. నిందితుడు షేక్ రసూల్ విడుదల చేసిన వీడియోలో తాను కాంగ్రెస్ కార్యకర్తనని చెప్పుకోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. వెంటనే నిందితుడిని శిక్షించాలని డిమాండ్ చేశారు. పాశం కుమార్, చెలివెరి దాసు, రమేశ్ నాయక్, ఆరేటి రఘు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన



జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్ బీసీ బాలుర వసతి గృహంలో మంగళవారం రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా రవాణ శాఖ అధికారి ఉమామహేశ్వర్ హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రతపై చిన్నప్పటి నుంచి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన యాదాగౌడ్



ఖలీల్‌వాడి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీఎం నారాచంద్రబాబునాయుడు తమ్ముడు మాజీ ఎమ్మెల్యే నారారామ్మూర్తి నాయుడు మృతి చెందడంతో బాబును నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ టీడీపీ దేగాం యాదాగౌడ్ తన స్వగ్రామమైన నారావారి పల్లెలో మంగళవారం కలిసి పరామర్శించారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

ఆధ్యాత్మికం

లక్ష్మీ గణపతి ఆలయంలో మహా యజ్ఞం



మోపాల్/ నిజామాబాద్ రూరల్: నగర శివారులోని బోర్గాం(పి)లో ఉన్న శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో సంకష్ట హర చతుర్థిని పురస్కరించుకుని ఆలయ వ్యవస్థాపకుడు డాక్టర్ అరుణ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం మహా యజ్ఞం నిర్వహించారు. అనంతరం సాయంత్రం దీపారాధన, ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మహా అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



శంభుని ఆలయంలో రుద్ర హోమం



నిజామాబాద్ రూరల్: నగరంలోని శంభులింగేశ్వర ఆలయంలో కార్తీక మాసం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని మంగళవారం భక్తిశ్రద్ధలతో రుద్ర హోమం నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీరాం రవీందర్, గాండ్ల లింగం, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది కిశోర్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు ఇవ్వాలి



తెయూ(డిచ్‌పల్లి): తెయూలో ప్రవేశ పరీక్ష రాసి సీట్లు పొందిన ప్రతి విద్యార్థికి క్యాంపస్‌లో హాస్టల్ సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విఘ్నేశ్ డిమాండ్ చేశారు. క్యాంపస్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్పొరేట్ తరహాలో పెంచిన హాస్టల్ డిపాజిట్‌ను తగ్గించాలన్నారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, శివ, దినేశ్, చిత్రు, వంశి తదితరులు పాల్గొన్నారు.

తరుగు లేకుండా ధాన్యం కొనుగోళ్లు



మోర్తాడ్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలాంటి తరుగు లేకుండా రైతుల నుంచి ధాన్యం సేకరణ జరుగుతోందని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట్ అన్వేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్‌లో ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోళ్లలో విపరీతంగా తరుగు తీసి నాయకులు, అధికారులు, మిల్లర్లు జేబులు నింపుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు ఎలాంటి తరుగు లేకుండా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ.500ల బోనస్‌ను చెల్లిస్తున్నామని చెప్పారు. ఆయన వెంట నాయకులు శివన్నోళ్ల శివకుమార్, దేవారెడ్డి, ఆడెపు గంగాప్రసాద్, కొత్రెపల్లి లింగారెడ్డి, ముస్కు మోహన్, దేశబోయిన సంజీవ్, దొంచంద వెంకట్‌రెడ్డి, శ్యామ్‌సన్, మధు తదితరులు ఉన్నారు.

గర్భిణులకు యోగాపై అవగాహన సదస్సు



ధర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణులకు యోగా అవశ్యకతపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. యోగ శిక్షకుడు శ్రీనివాస్ యోగాసనాలను చేసే విధానాన్ని గర్భిణులకు వివరించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి సుశాంత్, ఆయుష్ ఫార్మసిస్ట్ మురళి, హెల్త్ సూపర్‌వైజర్ భూలక్ష్మి తదితరులు ఉన్నారు.

వైద్యశాఖ మంత్రిని కలిసిన ఆర్ఎంపీ, పీఎంపీ నాయకులు



నిజామాబాద్‌నాగారం: సంగారెడ్డి జిల్లాలో వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను పీఎంపీ, ఆర్ఎంపీ సంఘాల ఉమ్మడి వేదిక రాష్ట్ర నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఉమ్మడి వేదిక నాయకులు వెంకట్‌రెడ్డి, ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పులగం మోహన్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

బీజేపీపై విమర్శలు తగదు

సుభాష్‌నగర్: బీజేపీపై, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు సరైంది కాదని పార్టీ జిల్లా అధ్యక్షులు కులచారి దినేశ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్‌రెడ్డి అనే పేరు వినపడలేదని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి తెలంగాణ సాధన కోసం పోరు యాత్రచేశారని అన్నారు. ఇకపై బీజేపీ, పార్టీ నాయకులను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,400	వెండి(కిలో)	95,500
22 క్యారెట్స్	72,335		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	40	గాజరుగడ్డ	70	100
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	40	60	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	70	90	చామగడ్డ	40	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అమరన్(తెలుగు)-10.30 4.25 10.30. లక్కీ భాస్కర్(తెలుగు)-1.30 7.40
స్క్రీన్-3	కంగువ - 10.30 4.30 10.40. అమరన్ (తెలుగు) - 1.30 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కంగువ 3డీ (తెలుగు)-11.50 3.15 6.40 10.10
స్క్రీన్-2	గ్లాడియేటర్-2 (తెలుగు)-12.10 మట్కా (తెలుగు)-3.35 7.00 క(తెలుగు)-10.25
స్క్రీన్-3	అమరన్(తెలుగు)- 11.45 3.15 6.50 లక్కీ భాస్కర్(తెలుగు)-10.25
స్క్రీన్ -4	క(తెలుగు)-1.00 లక్కీ భాస్కర్ (తెలుగు) - 4.15 గ్లాడియేటర్ (తెలుగు)- 7.30 అమరన్ (తెలుగు)- 10.45
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	మట్కా (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)